'జై హనుమాన్' సినిమాలో

# రానా దగ్గుబాటి!



08

వాస్తవాలు పలుకు DD9 వార్త
TGTEL/26/A2635
తెలుగు దినపత్రిక




హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 75 | 28-07-2026 మంగళవారం | పేజీలు: 08 | వెల: 3/-

## విద్యార్థులపై లాఠీఛార్జీ సరికాదు

**శాంతియుత నిరసన రాజ్యాంగబద్ధ హక్కు: సీజేఐ**
**మితిమీరిన బలప్రయోగంపై పోలీసులకు చురకలు**
**నిరసనల నిర్వహణకు ఏకరీతి మార్గదర్శకాల అవసరం**
**ఆకతాయిలపై కఠిన చర్యలకు అధికారాలు ఉండాలన్న జస్టిస్ బాగ్చి**
**సీసీటీవీ, బాడీ కెమెరా ఫుటేజీ భద్రపరచాలని పిటిషనర్ల విజ్ఞప్తి**
**విచారణను మంగళవారానికి వాయిదా వేసిన ధర్మాసనం**

**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**

దిల్లీలో విద్యార్థుల నిరసనల సందర్భంగా పోలీసులు లాఠీఛార్జీ చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఆందోళనలను కారణంగా చూపుతూ మితిమీరిన బలప్రయోగం చేయడం సమంజసం కాదని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జులై 20న జరిగిన విద్యార్థుల ఆందోళనల సమయంలో పోలీసుల చర్యలను మిగతా 2లో..



## జాతి భవిష్యత్తుకు భట్టి ప్రణాళిక

**ఉచితాలు కావు,ఇవి ప్రజల భవితపై ప్రభుత్వ పెట్టుబడులు!**
**అర్ధాకలితో ఏ విద్యార్థి బడికి వెళ్ళకూడదు అన్నదే ప్రభుత్వ ధ్యేయం**
**చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 27 లక్షల మంది విద్యార్థులకు ఉచిత అల్పాహారం!**
**అధికారమంటే పెత్తనం కాదు సమాజ హితం**
**పీపుల్స్ మార్చ్ పాదయాత్రే ఇందిరమ్మ పాలనకు దిక్సూచి!**
**సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ప్రారంభ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మధిర, (డిడి9 వార్త):**

ప్రజలకు అందజేసే ఏ సంక్షేమ పథకమైనా కేవలం తాత్కాలిక తాయిలం కాదని, అది భావితరాల ప్రగతి కోసం ప్రభుత్వం అందించే అక్షరాలా ప్రజా పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గర్వంగా స్పష్టం చేశారు. పరిశ్రమలు, భారీ ప్రాజెక్టులపై ఏ విధంగానైతే అభివృద్ధి కాంక్షతో మిగతా 2లో..



# గ్లోబరీనా.. నా బినామీ అయితే ఆధారాలు చూపండి

### సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

**గ్లోబరీనా ఆరోపణలపై పరువు నష్టం నోటీసులు పంపిన కేటీఆర్**
**మోదీ పేరును ప్రస్తావించని సీఎం రేవంత్‌పై విమర్శలు**
**కొడంగల్ ధర్నా రాజకీయ నాటకమేనని వ్యాఖ్యలు**
**'నా బినామీ అయితే ప్రభుత్వం ఎందుకు ఒప్పందాలు చేసుకుంది?'**
**రేవంత్ కుటుంబంపై సిట్, సీఐడీ విచారణకు సిద్ధమా? అంటూ సవాల్**
**గ్లోబరీనా ఆరోపణలు రుజువు చేయాలి.. లేకుంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

గ్లోబరీనా తన బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇప్పటికే పరువు నష్టం నోటీసులు పంపానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈరోజు(గురువారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి.. ఒక్కసారి కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరును ప్రస్తావించలేదని విమర్శించారు. లోక్‌భవన్ ముందు ధర్నా చేయాల్సింది పోయి కొడంగల్‌లో మిగతా 2లో..

## విద్యార్థులపై దాడులు ఆపాలి

### మోదీ క్షమాపణ చెప్పాలి: రాహుల్ గాంధీ

**విద్యార్థుల అణచివేతపై కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు**
**ఏకే-47 కాల్పులు, లాఠీఛార్జీలపై తీవ్ర ఆగ్రహం**
**విద్యార్థులపై కేసులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్న కాంగ్రెస్ ఎంపీ**
**ఇచ్చిన హామీలను ప్రధాని మోదీ నిలబెట్టుకోలేదని ఆరోపణ**
**దాడులకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శల వెల్లువ**



**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**

దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, కేసుల నమోదు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మిగతా 2లో..



02

## విద్యార్థులపై పోలీసుల దాడులకు నిరసన

**కాంగ్రెస్ నేతృత్వంలో విపక్షాల నిరసన**
**విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండించిన ఎంపీలు**
**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**జులై 20 'సంసద్ మార్చ్' ఘటనపై ఆగ్రహం**
**పార్లమెంట్‌లో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచిన ప్రతిపక్షం**
**విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్**



## ఇరాన్ నౌకపై ఉక్రెయిన్ దాడి..

**తీవ్ర పరిణామాలుంటాయని టెహ్రాన్ హెచ్చరిక**
**కాస్పియన్ సముద్రంలో ఇరాన్ వాణిజ్య నౌకపై దాడి**
**ఒక నావికుడు మృతి.. మరొకరికి గాయాలు**
**ఉక్రెయిన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక**
**కీవ్‌ను కట్టడి చేయాలని ఐరోపా దేశాలకు ఇరాన్ డిమాండ్**

02




## భారీ వర్షాల హెచ్చరిక

**ఐటీ కంపెనీలకు సైబరాబాద్ పోలీసుల కీలక సూచనలు**
**సాయంత్రం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం**
**పీక్ అవర్స్‌లో తీవ్ర ట్రాఫిక్ రద్దీపై హెచ్చరిక**
**దశల వారీగా ముందస్తు లాగౌట్ ఇవ్వాలని ఐటీ సంస్థలకు విజ్ఞప్తి**

02

## నీట్ ఉద్యమ స్ఫూర్తితో .. కాక్రోచ్ దీర్ఘకాలిక ప్రజా ఉద్యమం వైపు అడుగులు..?!

**ఈ-20 పెట్రోల్ విధానంపై సమీక్ష డిమాండ్**
**పెట్రోల్, డీజిల్ ధరలపై పారదర్శక విధానం**
**నీట్, యూజీసీతో పాటు అన్ని పరీక్షల్లో సంస్కరణలు**
**పేపర్ లీకేజీలకు కఠిన చట్టం**
**ఈ-20 పెట్రోల్ నుంచి ఈవీఎంల వరకు కొత్త అజెండా!**




**హైదరాబాద్, (డిడి9 వార్త):**

నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనతో దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన లోకం తీవ్ర నిరసన జ్వాలలతో రగిలిపోయింది. ఇప్పటివరకు సినిమాలు, క్రికెట్, సోషల్ మీడియాకే పరిమితమయ్యారని భావించిన 'జెన్‌జీ' తరం, ప్రభుత్వ విధానాలపై సంఘటితంగా స్పందిస్తూ ఉద్యమ బాట పట్టడం భారత రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన నిరసనలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమయ్యాయి. నీట్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి రావడం, అనంతరం కేంద్ర విద్యాశాఖలో చోటుచేసుకున్న పరిణామాలు ఈ ఉద్యమానికి మరింత ప్రాధాన్యం తీసుకొచ్చాయి. అయితే సీజేపీ ఉద్యమం ఇక్కడితో ముగిసిపోతుందా? లేక దేశవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేసే ఇతర మిగతా 2లో..



## హైదరాబాద్ మెట్రోకు మేకోవర్.. 10 స్టేషన్లతో కొత్త ప్లాన్.!

**మెట్రో స్టేషన్ల అభివృద్ధికి అజిత్ రెడ్డి ఆదేశాలు**
**బేగంపేట్ నుంచి రాయదుర్గ్ వరకు క్షేత్రస్థాయి తనిఖీ**
**పార్కింగ్, పారిశుధ్యం, ప్రయాణికుల సౌకర్యాలపై ఫోకస్**
**తొలి విడతలో 10 స్టేషన్లను మోడల్‌గా తీర్చిదిద్దే ప్రణాళిక**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా హైదరాబాద్ మెట్రో రైల్ (HMRL) అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి. అజిత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్లను అన్ని విధాలా తీర్చిదిద్దేందుకు వెంటనే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని మిగతా 2లో..

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు షాక్

**కమిషనర్ పోస్టు నుంచి తొలగించాలని సీఎస్‌కు ఆదేశం**
**63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం**
**కోర్టు ఆదేశాలను పదేపదే ఉల్లంఘించడం సరికాదన్న ధర్మాసనం**
**రంగనాథ్ స్థానంలో కొత్త అధికారిని నియమించాలని సూచన**
**తదుపరి విచారణకు రంగనాథ్ వ్యక్తిగత హాజరుకు ఆదేశం**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తప్పించి, స్థానంలో మరో అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్)ను హైకోర్టు ఆదేశించింది. రంగనాథ్‌పై ఇప్పటికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, కోర్టు ఆదేశాలను పదేపదే ఉల్లంఘించడం మిగతా 2లో..



## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు

**సింగరేణిని బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసింది: కిషన్ రెడ్డి**
**దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని వ్యాఖ్య**
**నాలుగు రాష్ట్రాలు, ఎన్‌టీపీసీకి సింగరేణి నుంచి బొగ్గు సరఫరా**
**బీఆర్ఎస్ హయాంలో సంస్థకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపణ**
**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా పరిస్థితి మెరుగుపడలేదని విమర్శ**
**సింగరేణిలో కేంద్రానికి 49%, రాష్ట్రానికి 51%వాటా ఉందన్న కేంద్రమంత్రి**
**రాజకీయాల కోసం సింగరేణిని వాడుకున్నారని కేసీఆర్‌పై మండిపాటు**

02

